తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
11 మే 2025
సంపుటి : 2
సంచిక : 303
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## దేశం కోసం భారత్ బలగాలు
# ఎప్పుడూ సిద్ధమే

- భారత్ దాడిలో పాక్ ఎయిర్ బేస్‌లు ధ్వంసం
- కోలుకోలేని దెబ్బ కొట్టిన రక్షణ దళాలు
- దేశ సార్వభౌమత్వానికి సవాల్ విసిరితే సహించేది లేదు
- రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే10(తరంగాలు)
దేశ రక్షణ కోసం భారత సైనయం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడంలో ముందుంటామని అన్నారు. కొన్ని రోజులుగా భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఇరుదేశాల విదేశాంగ శాఖలు ప్రకటించాయి. ఈ ప్రకటన

- మిగతా 2లో పేజిలో



# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు



- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

హైదరాబాద్,మే1(తరంగాలు) నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ'

- మిగతా 2లో పేజిలో

# కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం



- మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి

2 లో

# కాల్పుల విరమణకు అంగీకారం



2లో

- శాంతికి ఎప్పుడూ పాక్ కట్టుబడి ఉంటుంది
- అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం
- చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్

## అమయాకులను ఊచకోత కోయమని
# ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక



న్యూఢిల్లీ,మే10 తరంగాలు)
పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో

- మిగతా 2లో పేజిలో

# భారత్ దెబ్బకు


## పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం



- దెబ్బకు దిమ్మతిరిగిన పాక్ నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్





న్యూఢిల్లీ,మే10 (తరంగాలు)
దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనేపట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అద్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని

మిగతా 2లో

## దేశభద్రత కోసం
# తీసుకునే నిర్ణయానికి కట్టుబడిఉంటాం

కాల్పుల విరమణను స్వాగతించిన సిఎం చంద్రబాబు



## జనావాసాలతపై దాడులతో
# రెచ్చగొడుతున్న పాక్

- ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
- హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
- హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
- శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

2లో



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ఆదివారం 11-5 -2025

## కాల్పుల విరమణకు అంగీకారం

ఇస్లామాబాద్,మే10 కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు.

శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిసైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది

## దేశభద్రత కోసం తీసుకునే నిర్ణయానికి కట్టుబడిఉంటాం

అమరావతి,మే10 భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్రిక్తతల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో సంతాపం వ్యక్తం చేశారు. దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతు తెలపాలని.. దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం. దేశ రక్షణ కోసం జరిగిన వీరోచిత పోరాటంలో అగ్నివీర్ మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం.

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ.. ఎవరు మనపైకి వచ్చినా ఉపేక్షించేది లేదు. ప్రజా స్వామ్యంలో అభిప్రాయభేదాలు ఉన్నా.. దేశ సమగ్రత విష య ంలో అందరం ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం. మత విద్వేషాలు లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని చంద్రబాబు అన్నారు.

## జనావాసాలతపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

న్యూఢిల్లీ,మే10 ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహద్దు వెంబగి గ్రామాలపై దాడులకు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణులు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్‌లోని రఫీకితో సహా నాలుగు పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జనరల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్‌ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ మరియు లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం

(మొదటి పేజి (తరువాయి)

యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచిస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్దానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్దానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో



పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది.

## దేశం కోసం భారత్ బలగాలు ఎప్పుడూ సిద్ధమే



అనంతరం భారత సైనికాధికారులు మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై పాక్ అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని, అయినప్పటికీ భారత సైన్యం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని వెల్లడించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ దాడులకు తెగబడితే దీటుగా సమాధానమిస్తామని స్పష్టం చేశారు. భారత్‌పై కవ్వింపు చర్యలకు దిగి పాక్ తీవ్రంగా నష్టపోయిందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ప్రకటన తర్వాత శనివారం విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్ రా-400తోపాటు- బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన ఓఎ-17 నాశనం చేసిందంటూ పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. ఎూ-400 సేఫ్ అని.. భారత ఆర్మీకి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని ప్రార్థనా స్థలాలను భారత్ టార్గెట్ చేయలేదని చెప్పారు. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్‌లోని మన వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని పాకిస్తాన్ అసత్య ప్రచారం చేసిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఆర్మీ బేస్‌లను, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత సైన్యం ధ్వంసం చేసిందని చెప్పారు. ఇక పాకిస్తాన్ ఎలాంటి కవ్వింపు చర్యలకు దిగినా దీటుగా జవాబిస్తామని సోఫియా ఖురేషి హెచ్చరించారు.

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం



శ్రీనగర్,మే10( గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.

. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్..

ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయ కులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహాల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూ ర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయ ంకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు

**తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్**


గౌహతి,మే10: పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది.


ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావ ౦ణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జా తీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8 ,540 కోట్లు) మంజూర య్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందిం చారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత ఎూఉ 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదిం చడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది

ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందిం చారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు- వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు.

తరంగాలు
ఆదివారం 11-5 -2025

# పలు శుభకార్యాలకు హాజరైన పెద్ది










నర్సంపేట మే 10 తరంగాలు: నర్సంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాలలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు శనివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు. దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల శ్రీనివాస్ సునీత ల కుమారుడు సునీల్ శ్రీజల వివాహ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన మైదం రవి సునీత దంపతుల కుమారుడు నాగరాజు జయశ్రీ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నారాయణ తండా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ డైరెక్టర్ బానోతు సారంగం సుగుణ దంపతుల కుమారుడు సురేష్ ప్రసన్న ల వివాహ రిసెప్షన్ కు పెద్ది హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పై కార్యక్రమాలలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు మండల గ్రామస్థాయి నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు. నల్లబెల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల క్లస్టర్ బాధ్యులు ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఇంగ్లీ శివాజీ మనవడు దేవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ నల్లబెల్లి మండల పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మండల నాయకులు వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు. నందిగామ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య సీతారాం కమల దంపతుల కుమారుడు మధుకర్ మానస వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన,ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి మే 10 (తరంగాలు)దుగ్గొండి మండలం గిర్ని బావి గ్రామంలో ఈరోజు కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీరప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం కార్య క్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని బీరప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస రెడ్డి,చుక్క.రమేష్, యూత్ నాయకులు శివాజీ,భరత్, కురుమ సంఘ%శీ%, నాయకులు. భక్తులు. పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్

కేసముద్రం, మే 10, (తరంగాలు)మండలంలోని కాట్రపల్లి, ఉప్పరపల్లి,మహమ్మద్ పట్నం,కల్వల,తాళ్ల పూస పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం తాసిల్దార్ రాగం ఎర్రయ్య,తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎర్రయ్య మాట్లాడుతూ శనివారం రోజున కొనుగోలు కేంద్రాల నుంచి 22 లారీలు,6 ట్రాక్టర్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు .మండలంలోని 13 మిల్లులకు వివిధ మండలాల నుంచి 53 లారీల ధాన్యం వచ్చిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, సిబ్బందికి,రైతులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.





# ప్రగతి చక్రం అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులు

**అభినందించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి**



నర్సంపేట మే 10 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన ఐదుగురు ప్రగతి చక్ర అవార్డులు అందుకున్నట్లు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శనివారం తెలిపారు. వరంగల్ రీజియన్ మేనేజర్ విజయబాను ఆధ్వర్యంలో ప్రగతి చక్ర అవార్డుల కార్యక్రమం తొర్రుర్ డిపోలో శనివారం నిర్వహించారు. అవార్డుల పంపిణీలో భాగంగా నర్సంపేట డిపోకు ఇందన పొదుపు మరియు ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన ఉద్యోగులు హరిసింగ్, ఎన్ ఎన్ రావ్, ఎస్ ఎస్ పాణి, పి వి రావ్, మహేష్ లు ప్రగతి చక్ర అవార్డులు పొందినట్లు తెలిపారు. అవార్డులు పొందిన వారికి మెమొంటో మరియు క్యాష్ అందజేసినట్లు తెలిపారు. వీరిని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అభినందించారు. ప్రతీ ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, మహేష్, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ప్రభాకర్, సేఫ్టీ వార్డెన్ బాబు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బతో వృద్ధుడి మృతి

## కుటుంబానికి దాతల ఆర్థిక సహాయం



తలకొండపల్లి,మే 10, తరంగాలు ప్రతినిధి:
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దాసరి చుక్కయ్య ఎండ తీవ్రతతో అస్వస్థతకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గౌరీ జ్యువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి వాళ్ళ తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమిరెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కరు 2500 చొప్పున5 వేల రూపాయలు ,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3వేలు మరియు స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ1000 రూపాయలు మొత్తం తొమ్మిది వేలరూపాయలను మృతుడి కుమారుడు దాసరి విష్ణుకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏమిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ టీసీ దాసరి యాదయ్య, దిశా రిపోర్టర్ చంద్రకుమార్, కడారి యాదయ్య, దాసరి ఆనంద్, దాసరి గోపాల్, చింతపల్లి శీను, పబ్బతి శీను, దొడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాస్ కాలేదని మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య



కేసముద్రం,మే 10, ( తరంగాలు)
డిగ్రీ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మురళీధర్ రాజ్, తెలిపిన వివరాల ప్రకారం భూక్యారాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని అవిసల తండాకు కు చెందిన జాటోత్ మోహన్ (22) గతం లో డిగ్రీ పూర్తిచేసీ ఇప్పటికీ ఇంకా కొన్ని సబ్జెక్టులు బ్యాక్ లాగ్స్ ఉండగా మనస్థాపం చెంది తేదీ:06-05-2025 రోజున సాయంత్రం గడ్డి మందు తాగడం జరిగింది.అదే రోజు చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ తేదీ: 10-05-2025 మరణించడం జరిగింది.మోహన్ తండ్రి అయిన వాల్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా




వరంగల్ ప్రతినిధి,మే 10,తరంగాలు:
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన "రైతులకు పరిహారం చెల్లించాలి"

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి,10 మే, తరంగాలు: ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశి ంచారు.శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటలో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి,దామెర చెరువు సుందరీకరణ,పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కుడా ఆధ్వర్యంలోదామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకుగాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్,ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్,తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వలలో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



కేసముద్రం, మే 10, ( తరంగాలు) కల్వల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి గుడి నిర్మా ణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,ఆర్టీసీ అథారిటీ సభ్యుడు రావుల మురళి ముదిరాజ్ సంఘం నాయకులు అరెపల్లిగుట్టయ్య,సొసైటీ ఉపాధ్యక్షుడు పోతార బోయిన వెంకన్న,సభ్యులు కుంట వెంకన్న,పోతర బోయిన ఉప్పలయ్య,సొసైటీ డైరెక్టర్లు పోతార బోయిన శీను,తాడబోయిన నరేష్,సింగని రాజు, మరియు కుల పెద్ద మనుషులు జొన్నవాడ కుమార్,జొన్నగడ్డ రాజు,నూనె సుధాకర్,అరపెల్లి వీరయ్య,సింగని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ఆదివారం 11-5 -2025

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,10 మే,తరంగాలు: వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (12/05/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ





వరంగల్ ప్రతినిధి, మే 10,తరంగాలు : టేకుమట్ల వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఆశీర్వదించారు.బీజేపీ సీనియర్ నాయకులు టేకుమట్ల రేణుక - మల్లేష్ యాదవ్ కుమారుడి వివాహానికి కొన్ని అనివార్య కారణాలతో డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరుకాలేకపోయారు.శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట రత్నం సతీషా, భకం హరిశంకర్,మాచర్ల దీన్ దయాల్,మాచర్ల రవీందర్,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ పోలం అనిల్ రెడ్డిని పరామర్శించిన "ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు"





వరంగల్ ప్రతినిధి, మే 10,తరంగాలు: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనిల్ రెడ్డిని పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ %డ% బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గొర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ ప్రతినిధి, మే 10,తరంగాలు: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరే షన్ 44వ డివిజన్ పరిధి లోని కడిపికొండ సూర్యక్యూటరీ లోని పుష్కర రిసార్ట్ నందు ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుమార్తె పుప్పాల మానస - ఓం ప్రకాష్ దంపతుల పిల్లలు విరూపాక్షి, వామదేవ్ ల మొదటి జన్మదిన వేడుకల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని చిన్నారులను ఆశీర్వదిం చారు.ఎమ్మెల్యే తోపాటు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ సబ్ డివిజన్ లో రౌడీ షీట్ల తొలగింపు మేళా

## 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ఎత్తివేత..

## మార్పు కోసమే ఈ ప్రయత్నం

## -డిఎస్పీ తిరుపతి రావు

మహబూబాబాద్, మే 10, (తరంగాలు) మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపీఎస్ ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు, ప్రకటించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన వున్నవారిపై రౌడీ షీట్ల తొలగించపు మేళా మహబూబాబాద్ తోన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గోకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న రౌడీ షీటర్లను గుర్తించి వారిపై రౌడీ షీట్ తొలగించేం దుకుగాను జిల్లా పరిధిలో రౌడీషీట్ల తోలగింపు మేళాను ఏర్పాటు చేశారు .అధికారులు నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్ల తొలగించడం జరిగింది. దీని కోసం పరిధిలోని రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారు . ఈ జాబితాను అనుసరించి సత్ప్రవర్తన కలిగిన వారిపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపీఎస్ రౌడీ షీట్ తొలగింపు మేళా నిర్వహించారు. ఈ మేళాను ఉద్దేశించి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారిపై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు.సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు.ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని , అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు .ఇక గత కొద్దికాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని







గడపాలని సూచించారు . అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఆధే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు.ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్ , పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# వలస కూలీ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**పిడుగుపాటుతో మరణించిన బిహార్ హమాలీ బిట్టు భౌతిక దేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే**









వర్ధన్నపేట ప్రతినిధి 10మే, తరంగాలు : పిడుగుపాటుకు గురై మృతి చెందిన వలస కూలీ కుటుంబానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అండగా నిలిచారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కోనాపురం సమీపంలో వర్ధన్నపేట పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పిడుగుపాటుకు బీహార్ రాష్ట్రానికి చెందిన బిట్టు విన్ అనే వలస కూలి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా వర్షం కురవడంతో చెట్టు క్రిందికి తలదాచుకోవడానికి వెళ్లగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు మృతదేహం వద్దకు వెళ్లి నివాళులు అర్పించి తక్షణ సహాయంగా 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం వర్ధన్నపేట వేంకటేశ్వర తండా చెందిన మూడు గణేష్ పిడుగుపాటుకు గురై పట్టణం కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో అతన్ని పరామర్శించి డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం వెంటనే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి తరలించాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పనిచేస్తున్న సమయంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన వలస కార్మికుని మరణం నన్ను తీవ్రంగా కలిచివేసింది అన్నారు.వలస కార్మికులు మన రాష్ట్ర అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారు. ఇలాంటి విషాదకర సంఘటన జరగడం దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కొనుగోలు కేంద్రాల వద్ద కార్మికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మార్వో విజయ సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

## పోగొట్టుకున్న బ్యాగును తక్షణమే దొరకబట్టి పోగొట్టుకున్న వ్యక్తికి అందించిన కాజీపేట ట్రాఫిక్ పోలీసులు

క్రైమ్ ప్రతినిధి ఉమ్మడి జిల్లా,మే 10,తరంగాలు : ఆటోలో విడిచి వెళ్లిన బ్యాగును ట్రాఫిక్ పోలీసులకు అందజేసి ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకున్నాడు.

వివరాల్లోకి వెళితే ఆటో డ్రైవర్ బేడిగా జగదీశ్వర్ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఫాతిమా అడ్డా దగ్గర ఆటో ఎక్కిన దీపక శ్రీరామ్ 16 ఇయర్స్ ప్రసా అను అతను ఆటో నెంబర్ టీ ఎస్ 03%ఖదీ%8318 నెంబర్ గల ఆటోలో హనుమకొండ బస్టాండ్ లో దిగి తన బ్యాగులు మర్చిపోయాడు. అట్టి బ్యాగు నిజాయితీగా ఫాతిమా అడ్డా దగ్గర డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ భూక్య గణేష్ కు ఆటో డ్రైవర్ అందజేశాడు. బ్యాగులో ఉన్న వివరాలు తెలుసుకొని అట్టి వ్యక్తికి కాల్ చేసి పిలిపించి బ్యాగును కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావు చేతుల మీదుగా బ్యాగు బట్టలు 2000 రూపాయల నగదు పోగొట్టుకున్న శ్రీరామ్ కు అప్పగించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగదీశ్వర్ తోపాటు తోటి ఆటో



డ్రైవర్లను,కానిస్టేబుల్ గణేష్ ను ఎస్ఐ రామారావు అభినందించారు.

# పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగించిన మడికొండ పోలీసులు



క్రైమ్ ప్రతినిధి ఉమ్మడి జిల్లా, మే 10,తరంగాలు : ఆటోలో పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను మడికొండ పోలీసులు కనిపెట్టి మహిళకు అప్పగించారు.శనివారం మడికొండ గ్రామానికి చెందిన బండారి రాధిక అను మహిళా పని నిమిత్తం మడికొండ నుండి హన్మకొండ కు వెళ్లి తిరిగి ఆటోలో మడికొండ వచ్చింది. ఆమె ఆటో దిగిన తర్వాత కొద్దిసేపటికి చూడగా ఆమె పర్సు ఆటోలో మర్చిపోయిన విషయం గ్రహించి వెంటనే మడికొండ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్,ఎస్ ఐ రాజ్ కుమార్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గోవర్ధన్, శ్రవణ్, నవీద్ లను పంపించి ఎంక్వయిరీ చేయగా వారు అట్టి ఆటోను గుర్తించి పోగొట్టుకున్న భాధితురాలికి చెందిన పర్సు స్టేషన్ వద్దకు తీసుకుని వచ్చి ఆమెకు చూపించగా అందులో ఆమెకు చెందిన 2తులాల బంగారు గొలుసు మరియు చెవి కమ్మలు మొత్తం 2లక్షల విలువైన ఆభరణాలు తిరిగి అప్పగించడం జరిగింది. పోయిన ఆభరణాలు తిరిగి దొరకపట్టడంతో రాధిక సంతోషం వ్యక్తం చేస్తూ ఇన్స్పెక్టర్ కిషన్ కి కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు ఇన్స్పెక్టర్ కిషన్ ను సిబ్బందిని అభినందించారు.

# శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

## సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

హైదరాబాద్,మే10: నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# నా సిందూరాన్ని దేశ రక్షణకు పంపుతున్నా

## జవాన్ భార్య ధీరత్వం

ముంబై,మే10నా సిందూరాన్ని దేశ రక్షణ కోసం పంపుతున్నా' అంటూ నవ వధువు పెళ్లయిన మూడు రోజులకే భర్తను సరిహద్దుల్లోకి పంపి ఆదర్శంగా నిలుస్తోంది. ఇందుకు గర్విస్తున్నాని తెలిపింది. దేశం కన్నా తనకు మరేదీ ముఖ్యం కాదని తెలిపి ధీరత్వాన్ని చాటింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల దృష్ట్యా పారా మిలిటరీ బలగాలకు సెలవులు రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన జవాను మనోజ్ పాటిల్‌కు.. బోర్డర్‌కు తిరిగి రావాలని ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది. అయితే మనోజ్‌కి ఈనెల 5నే వివాహం జరిగింది. పెళ్లయి వారం రోజులు కూడా గడవకముందే విధుల్లో చేరాల్సి రావడంతో భార్య యామిని, కుటు-ంబ సభ్యులు బాధను దిగమింగుకొని మనోజ్‌ను దేశ రక్షణ కోసం పంపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.అలాగే ఆమెను అంతా అభినందించారు.

# కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

## రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు

## సోషల్ మీడియాలో డోనాల్డం ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్,మే10: భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

# శ్రీసిటీలో అలరించిన 'ఆత్రేయ గీతామృతం'



శ్రీసిటీ, మే 10:
శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ లో శనివారం నిర్వహించిన 'ఆత్రేయ గీతామృతం' కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు వక్తగా విచ్చేసి, ఆత్రేయ గారి సినీ గీతాలు, అందులోని అర్థవంతమైన సాహిత్యం, మాధుర్యం, ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. శంకరరావు ప్రసంగిస్తూ.. ' సినీ సాహిత్యంలో ఓ విశిష్ట మైలురాయి ఆత్రేయ గీతాలు. మనస్సును హత్తుకునే గీతాలతో మనస్సు కవిగా ఆయన గుర్తింపు పొందారు. మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు కూడా చెప్పలేని రీతిలో మనస్సు గురించి ఎంతో విశ్లేషణాత్మకంగా ఆయన తన సాహిత్యం ద్వారా చెప్పారు. ప్రజా కవులుగా కిర్తించబడ్డ కొద్దిమంది సినీ కవుల్లో ఆత్రేయ ఒకరు. ప్రజలు మాట్లాడుకునే సరళమైన భాషలో ఆయన రచనలు సామాన్య జనం గుండె లోతులకు వెళ్లి, వారిని రంజింపచేశాయి. ఆయన పాటల్లో సామాజిక స్పృహ, ఆదర్శ భావాలు కనిపిస్తాయి. మానవ సంబంధాలు, మానవత్వాన్ని తట్టిలేపే సాహిత్యం ఆయనది. నాటక రచయితగా తన ప్రయాణాన్ని ప్రారంభించి సినీ రచయితగా స్థిరపడ్డారు. 1951లో దీక్ష సినిమా ద్వారా తన మొదటి సినీ గేయ రచనను మొదలుపెట్టి 4 దశాబ్దాలుగా మనస్సు, అనుబంధాలు, ప్రేమ, విరహం, స్నేహం, భక్తి గీతాలుగా 2 వేల పైచిలుకు పాటలు రాసిన ఘనత ఆత్రేయది' అంటూ పేర్కొన్నారు.మూగమనసులు సినిమాలోని 'నా పాట నీ నోట పలకాలి చిలుక', 'ముద్దబంతి పువ్వులో మూగకళ్ళ ఊసులో', 'నీ ముక్కు మీద కోపం ముఖానికే అందం', తొలికోడి కూసింది సినిమాలోని 'అందమైన లోకమని, రంగురంగు లుంటాయని', మరోచరిత్ర లోని 'ఏ తీగ పువ్వును ఏ కొమ్మ కాసెను', 'కలసి ఉంటే కలదు సుఖము', ప్రేమ తరంగాలు చిత్రంలో 'మనసు ఒక మందారం', ఇలా అత్యంత ప్రాచుర్యం పొందిన ఆత్రేయ కొన్ని సినీ గీతాలను ప్రస్తావిస్తూ, వాటిని పాటలు, విశ్లేషణ రూపంలో సాగిన శంకరరావు ప్రసంగం అందరినీ ఎంతగానో అలరించాయి. వర్తమాన రచయితలకు ఆత్రేయ గొప్ప స్ఫూర్తిగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తన ప్రకటనలో ఉపన్యాసకులు విస్తాలి శంకరరావును ప్రశంసించారు. శ్రీసిటీ ప్రాంతంలో ఆధ్యాత్మిక, సాహిత్య వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీవాణి వేదిక ద్వారా ఈ తరహా మంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# స్వర్గీయ పీవీ రావు ఆశయాలను ముందుకు తీసుకుపోతూ మాల కుల బందావులను ఏకతాటి పైకి తీసుకువచ్చి మన హక్కుల కోసం ఉద్యమిద్దామని మాల సంఘం నాయకులు ముక్క సుదర్శన్, ఎరుకల లక్ష్మణరావు పిలుపునిచ్చారు.



మే. 10. 8ఇంక్లైన్ కాలని
గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోనీ మాల సంఘం కార్యాలయంలో శనివారం పీవీ రావు 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాల సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి,చిత్రపటం ముందు పుష్పాలను ఉంచుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ రావు మాల సంఘం ఏర్పాటు, మాలల హక్కుల కోసం అప్పటి ప్రభుత్వాలను ఎదిరించి పోరాడిన తీరును సంఘం నాయకులు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ పీవీ రావు తన జీవితాన్ని మాలల హక్కుల కోసం, మాల సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం త్యాగం చేశారని తెలిపారు. పాలకుల చేతుల్లో ఎన్నో ఎదురుదెబ్బలు తిని మాల సంఘం ప్రతిష్ఠతను కాపాడిన వ్యక్తి పీవీ రావు అని, మాల సంఘం నాయకులంతా ఐక్యతగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు,పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, ప్రధానకార్యదర్శి మద్రి ఐలయ్య, కోశాధికారి ఎరుకల లింగమూర్తి, నాయకులు ఈద రాంచందర్,పులి మోహన్, మదాసు రామ్మూర్తి,గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి,,పిట్టల వెంకటి,బొమ్మక రాయలింగు, ఆరె దేవకరున, నంది నాగేశ్వర రావు,నూకల మొండి, దాసరి కిష్టయ్య,నంది నరేష్,దాసరి రమేష్, రామస్వామి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు

## -టీయూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ

మే. 10. 8ఇంక్లైన్ కాలనిరాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితా లు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం నాడు మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఘనంగా శివ కేశవ ఆలయం 25 వ వార్షికోత్సవ వేడుకలు

## అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు



మందమర్రి,
మందమర్రి పట్టణ అంగడి బజార్ లోని శ్రీశ్రీశ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ రజితోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ 25 వ వార్షికోత్సవ ఉత్సవాలను శుక్రవారం నుండి శనివారం వరకు అత్యంత వైభవంగ నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు దిలీప్ శుక్ల శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క 25 వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 9 వ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని ప్రతిరోజు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈనాటి ఆలయ రజితోత్సవ ఉత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించామని, భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీకి,భక్తులకు శుభాభివందనాలు తెలియజేశారు.

# పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం



మే. 10. 8ఇంక్లైన్ కాలని.జమ్మూకాశ్మీర్‌లో పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29)సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర - తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్ గ్రామంఈరోజు స్వస్థలానికి చేరుకోనున్న సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం-

## సంపాదకీయం

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్దాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్దంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్దాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా... ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్దానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్దం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్దమంటే ఆషామాషీ కాదు. అ÷–దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్దాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు–, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే– అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది.

ఆ పోస్టను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధిం చినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది.

# తప్పుడు వార్తలతో పాక్ హల్‌చల్

## ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న భారత్– తప్పుడు ప్రచారాలకు చైనా సైదోడు

న్యూఢిల్లీ,మే10 ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్‌తో పాకిస్తాన్ విలవిలలాడిపోతోంది. ఏం చేయాలో, ఎలా దెబ్బకొట్టాలో తెలీక.. చివరకు తప్పుడు ప్రచారానికి తెర తీస్తోంది. దీనికి తన మిత్ర దేశమైన చైనా సపోర్టు కూడా తీసుకుంది. సాధారణ ప్రజలపై తాము దాడులు చేయడం లేదని పాకిస్థాన్ బుకాయింపులను భారత ఆర్మీ తిప్పికొట్టింది. జమ్ములోని నివాస ప్రాంతాలు, ఆలయాలపై పాక్ నిరంతరం దాడులకు తెగబడుతోందని కేంద్రం పేర్కొంది. అందుకు సాక్ష్యంగా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. జమ్మూకశ్మీర్‌లోని శంభూ దేవాలయం ధ్వంసమైనట్లు రక్షణ శాఖ ఫొటోలు, వీడియోను విడుదల చేసింది. రాత్రంతా డ్రోన్లతో దాడులు చేస్తూనే ఉందని.. భారత ఆర్మీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు– పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు సాయుధ బలగాలు కృతనిశ్చయంతో సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. పశ్చిమ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగుతున్నది. దాయాది పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతున్నది. సరిహద్దు వెంట కవ్వింపు చర్యలకు దిగుతూ.. దాడులు చేస్తున్నది. శనివారం ఉదయం కూడా డ్రోన్ అటాక్ జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకు.. పాక్‌కు చెందిన డ్రోన్లు భారీ సంఖ్యలో అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్‌లో కనిపించాయి. తక్షణమే భారతీయ సైన్యం స్పందించింది. ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దానికి సంబంధించిన వీడియోను ఆర్మీ విడుదల చేసింది. ఇకపోతే పాక్ తప్పుడు ప్రచారాలకు చైనా దోహదపడుతోంది. పాక్, చైనా రెండూ కలిసి భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400 పై తప్పుడు ప్రచారానికి తెగబడ్డాయి.. సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ పోస్టు చేస్తున్న తప్పుడు ప్రచారాలను చైనా ప్రచారంలోకి తెస్తోంది..భారత్ దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్తాన్ ఎలాగైనా కసి తీర్చుకోవాలనే అక్కసుతో ఏవేవో కుటిల ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడడం, డ్రోన్‌లో దాడులు చేయడం వంటి ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇండియన్ ఆర్మీ వాటిని దీటుగా ఎదుర్కొంటోంది. అయితే ఈ క్రమంలో పాకిస్తాన్ విష ప్రచారానికి సిద్ధమైంది. భారత్ మిలిటరీ స్థావరాలపై దాడి చేశామంటూ ఒకసారి, పాక్ సైబర్ సైన్యం దాడిలో భారత్ పవర్‌గ్రిడ్ 70శాతం

నిర్వీర్యమైపోయిందని మరోసారి.. ఇలా తప్పుడు వార్తలు పోస్టు చేస్తోంది. అయితే అ వార్తలన్నీ ఫేక్ న్యూస్ అంటూ భారత వార్తాసంస్థ స్పష్టం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా, భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400పై దాడి చేశామంటూ మరో వార్తను ప్రచారం చేసింది. భారత శక్తిమంతమైన క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్‌కు చెందిన జేఎఫ్–17




యుద్ధ విమానంతో కూల్చేశామంటూ పాక్ ప్రభుత్వ రంగ మీడియా సంస్థ పేర్కొంది. అయితే ఈ వార్తలను చైనా ప్రభుత్వ రంగానికి చెందిన మీడియా ప్రచారంలోకి తెచ్చింది. అలాగే అజర్ బైజన్‌కు చెందిన మరో సంస్థ కూడా ఈ వార్తను వైరల్ చేసింది. ఈ వార్తలపై భారత ఆర్మీ అధికారులు స్పందించారు. పాక్ చేస్తున్న ప్రచారం తప్పు అని భారత సైనికాధికారులు తెలియజేశారు. ఎస్–400.. అనేది అత్యాధునిక రక్షణ వ్యవస్థ అని చెప్పొచ్చు. దీని రాడార్ రేంజి సుమారు 600 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో మొత్తం మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులతో పాటూ వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా ఢీకొట్టగలదు. ఈ రక్షణ వ్యవస్థను ప్రపంచంలో ఇప్పటివరకు రష్యా, చైనా, టర్కీలు వినియోగిస్తున్నాయి.

# పాక్‌కు దెబ్బమీద దెబ్బ

- రహిమ్యార్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసిన భారత్
- స్వతంత్ర దేశంగా ప్రకటించకన్న బలూచీ
- వరుస దెబ్బలకు తోడు ఆర్థికంగా కుదేలు

న్యూఢిల్లీ,మే10:యుద్ధం వల్ల పాకిస్తాన్‌కు తేరుకోలేని దెబ్బ తగులుతోంది. పాక్ ఆర్థికంగా కోలుకోవడానికి ఇంకో వందఏళ్లు పడుతుందని అంటున్నారు. అసలుకే ఆర్థికంగా చితికి పోయిన పాక్ ఈ యుద్ధంతో భారీగా నష్టపోయింది. ఇంకా నష్టపోతుంది కూడా. భారత్ ఎంతో తెలివిగా పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తోంది. ఏయిర్‌బేస్‌లను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తోంది. తాజాగా, దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన రహిమ్యార్ ఏయిర్‌బేస్‌ను భారత్ ధ్వంసం చేసింది. ఈ ఏయిర్‌బేస్ రాజస్తాన్ సరిహద్దు ప్రాంతానికి అతి దగ్గరలో ఉంది. మిలటరీ కార్యకలాపాలతో పాటు సివిల్ ఏవియేషన్‌కు కూడా పాక్ దీన్ని వాడుతోంది. చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఏయిర్‌బేస్, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టును భారత్ ధ్వంసం చేసింది. భారత్‌పై దాడి చేసి నష్టాన్నికలిగించామని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్న పాక్, తమ దేవంలో జరుగుతున్న నష్టాన్ని కప్పి పు÷–చుకుం టోంది. మరోవైపు స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపిలు ప్రధాని షెహబాజ్‌ను తిట్టి పోస్తున్నారు. మరోవైపు బలూచీ ఆందోళనలు, దాడులు పాక్‌ను ఊపిరిపీల్చుకోకుండా చేస్తున్నాకు. భారత్‌తో యుద్ధానికి దిగిన పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ పక్కలో బల్లెంలా మారింది. బలూచిస్థాన్‌ను స్వతంత్య్ర దేశంగా ప్రకటించుకునే దిశగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్ఏ), ఇతర వేర్పాటువాద గ్రూప్‌లు అడుగులు వేస్తున్నాయి. తాము స్వాతంత్య్రం పొందామని బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. బలూచిస్థాన్‌లో వరుస దాడులతో పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారత్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి చేసేందుకు పాక్ సైన్యం ప్రణాళికలు రచిస్తుంటే.. బలూచిస్థాన్‌లో కీలక ప్రాంతాలపై బీఎల్ఏ పట్టు– సాధిస్తున్నది. బాంబుదాడులు, బుల్లెట్లతో విరుచుకుపడుతూ అక్కడ గస్తీ కాస్తున్న పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తంగా ఇటు– తూర్పు ప్రాంతమైన భారత్ నుంచి, అటు– పశ్చిమ ప్రాంతమైన బలూచిస్థాన్ నుంచి జరుగుతున్న దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక సంపత్తి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలను బేరీజు వేస్తే.. అతి త్వరలో పాకిస్థాన్ రెండు ముక్కలు కావొచ్చని, బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. బలూచిస్థాన్‌లో బీఎల్ఏ, రెబల్స్ గ్రూప్స్ కలిసి కొంత కాలంగా పాక్ సైన్యంపై, ప్రభుత్వ ఆస్తులపై వరుసగా దాడులు చేస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో బీఎల్ఏ, రెబల్స్ దాడులు చేసినట్టు– అక్కడి మీడియా సంస్థలు తెలిపాయి. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గురువారం నాలుగు చోట్ల దాడులు జరిగినట్టు– స్థానిక రేడియో జుంబేష్ ఇంగ్లిష్ తెలిపింది. క్వెట్టా వ్యాప్తంగా పేలుళ్లు, తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించినట్టు– వెల్లడించింది. మేం క్వెట్టాతోపాటు– బలూచిస్థాన్ వ్యాప్తంగా అనేక సైనిక పోస్టులపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నాం అని బీఎల్ఏ తెలిపింది. కెచ్, మస్తంగ్, కచి ప్రాంతాల్లో పాక్ సైన్యంపై ఆరు దాడులు చేసినట్టు– వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలను వేర్పాటు–వాదులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బీఎల్ఏ అధికార ప్రతినిధి జియాంద్ బలూచ్ తెలిపిన వివరాల మేరకు బలూచిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. దీని ప్రకారం..

బలూచిస్థాన్‌కు కెచ్ జిల్లాలోని దస్తక్ ప్రాంతంలో బీఎల్ఏ రిమోట్ కంట్రోల్ ఐఈడీని పేల్చడంతో బాంబు డిస్పోజబుల్ స్కాడ్‌కు చెందిన ఒక సైనికుడు అక్కడికక్కడే మరణించాడు. అదే జిల్లాలోని కెట్గాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌పై దాడిచేసి పలువురు సైనికులను హతమార్చారు. జమురాన్ షా డ్యామ్ ప్రాంతంలో ఐఈడీతో పాక్ ఆర్మీ వాహనాలను ధ్వంసం




చేశారు. 'బలూచ్ వీరులు ఇప్పుడు నేరుగా పాక్ సైన్యంతో వీధుల్లో పోరాడుతున్నారు. ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. మాకు వైమానిక దళ మద్దతు అవసరం' అని వేర్పాటు–వాదులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు, వేర్పాటు– వా దులు పాకిస్థాన్ జెండాలను తొలగించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేశారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని వేర్పాటు–వాదులు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత ఏర్పాట్లకు, అధికారిక పత్రాల తయారీ, పౌరులకు గుర్తింపు కార్డుల జారీకి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. ఐక్యరాజ్యసమితి శాంతి దళాన్ని తమ ప్రాంతానికి పంపాలని, పాకిస్థాన్ సైన్యం ఆయుధాలను ఇక్కడే వదిలేసి వైదొలిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

బలూచిస్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసి, క్యాబినెట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే దేశ అవతరణ వేడుకలు నిర్వహిస్తామని, దీనికి మిత్ర దేశాలను ఆహ్వానిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వంలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలూచిస్థాన్ ప్రజలు పాక్ జెండాలను తొలగించి, సొంత జెండాలను ఎగురవేయడం మొదలు పెట్టారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌లోని తమ దౌత్య కార్యాలయాలను బలూచిస్థాన్‌కు తరలించాల్సిన సమయం వచ్చింది. పాకిస్థాన్‌కు వీడ్కోలు.. బలూచిస్థాన్‌కు స్వాగతం' అని బలూచ్ రచయిత మిర్ యార్ బలూచ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి

మాస్కో,మే10(ఆర్ఎన్ఎ): ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల పక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు.



# భారత్-పాక్‌ల మధ్య సయోధ్య కుదురుస్తాం

## పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ

న్యూఢిల్లీ,మే10 భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

# భారత్ దాడితో పాక్‌లో వణుకు

## సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం

### పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి



ఇస్లామాబాద్,మే10: భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్ ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము అపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం చేశామని వివరించారు. ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూదిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నిం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

# ఉద్రిక్తతలకు తోడు నీటికటకట

## ఎయూ హాస్టళ్లు తాత్కాలిక మూసివేత

విశాఖపట్టణం,మే10 భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఓవైపు పాకిస్తాన్.. జనావాసాలను టార్గెట్ చేస్తూ కాల్పులు జరుపుతోంది.. మరోవైపు డ్రోన్లతో భారత్‌పై దాడి చేస్తుండగా.. డ్రోన్లను కూల్చివేస్తూనే.. పాక్ కాల్పులను తిప్పికొడుతోంది భారత్.. ఇంకోవైపు.. పాకిస్తాన్‌పై విరుచుకుపడుతోంది.. అయితే, ఈ పరిస్థితుల నేపథ్యంలో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో శనివారం నుంచి హాస్టళ్లను వర్సిటీ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భారత్-పాక్ యుద్ధం కారణంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పరీక్షలు ముగిసిన వారు వెంటనే ఇళ్లకు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. భద్రతా కారణాలతో పాటు నీటి ఎద్దడి, వార్షిక మరమ్మత్తుల కోసం కూడా హాస్టళ్లు మూసివేస్తున్నట్టు ఆంధ్రా యూనివర్సిటీ- రిజిస్ట్రార్ ప్రకటించారు.

# పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

## రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు- బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు




హైదరాబాద్,మే10 పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచి తంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవా దుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామ ందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకం ఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు నిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మేమెవరి జోలికి వెళ్లం

## మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం

### బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్




ముంబై,మే10 పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించినవిషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# సరిహద్దు ఉద్రిక్తతలతో విద్యార్థుల ఆందోళన

## కేంద్రమంత్రి బండి చొరవతో స్వస్థలాలకు పయనం

శ్రీనగర్,మే10(ఆర్ఎన్ఎ): భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో 300 మందికిపైగా విద్యార్థులు ఉండగా.. వీరిలో పలువురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోతతో ఆందోళన చెందుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏపీ, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. దీంతో కేంద్ర మంత్రి తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్శిటీ డీన్‌తో మాట్లాడారు. సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి దిల్లీకి పంపించారు. అక్కడి నుంచి స్వస్థలాలకు చేరుకోనున్నారు.

# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు




ములుగు,మే10 ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుం ది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు

పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు-చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.




# బీఓఐ లాభంలో 82 శాతం వృద్ధి

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) మార్చితో ముగిసిన త్రైమాసికంలో 82 శాతం లాభ వృద్ధి నమోదు చేసింది. నికర వడ్డీ ఆదాయం 2 శాతం పెరిగి రూ.6,063 కోట్లకు చేరుకోగా, ఇతర ఆదాయం 96 శాతం పెరిగి రూ.3,428 కోట్లుగా నమోదైంది.

ముంబై: బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ).. మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో రూ.2,626 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే లాభం ఏకంగా 82 శాతం వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం 2 శాతం వృద్ధి చెంది రూ.6,063 కోట్లకు చేరుకోగా ఇతర ఆదాయం 96 శాతం పెరిగి రూ.3,428 కోట్లుగా నమోదైంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 12-13 శాతం రుణ వృద్ధి, 11-12




శాతం డిపాజిట్లలో వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్యాంక్ ఎండీ, సీఈఓ రజనీష్ కర్నాటక్ తెలిపారు.

# ఇక వాట్సప్ బాట్ ద్వారా ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఇప్పుడు వాట్సప్ బాట్ ద్వారా ప్రీమియం చెల్లింపుల సదుపాయం అందిస్తోంది. యూజర్లు వాట్సప్ బాట్‌ను ఉపయోగించి యూపీఐ, నెట్‌బ్యాంకింగ్, కార్డుల ద్వారా తమ చెల్లింపులు చేయగలరు.




న్యూఢిల్లీ: భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) "వాట్సప్ బాట్" ద్వారా ప్రీమియం చెల్లింపునకు మరో ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఎల్ఐసీ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న యూజర్లు 8976862090 నంబర్‌కు వాట్సప్ చేయడం ద్వారా తమ పాలసీల్లో చెల్లింపు బకాయిలను గుర్తించి వాట్సప్ బాట్ ద్వారా యూపీఐ/నెట్‌బ్యాంకింగ్/కార్డులను ఉపయోగించి చెల్లింపులు చేయవచ్చని ఎల్ఐసీ తెలిపింది. ఏయే పాలసీలకు ప్రీమియం చెల్లింపు బకాయి ఉందో గుర్తించడం, చెల్లించడం, రసీదు పొందడం అన్నీ వాట్సప్ బాట్ ద్వారా నే నిర్వహించుకోవచ్చని పేర్కొంది. ఈ సదుపాయం వల్ల కస్టమర్లు ఎక్కడ నుంచైనా ప్రీమియం చెల్లింపులు చేయ వచ్చని ఎల్ఐసీ ఎండీ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

# పీఎస్‌బీల లాభాల్లో సరికొత్త రికార్డు




న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరానికి (2024-25) గాను దేశంలోని డజను ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎస్‌బీ)ల మొత్తం వార్షిక లాభం సరికొత్త జీవితకాల రికార్డు స్థాయి రూ.1.78 లక్షల కోట్లకు చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఈ 12 పీఎస్‌బీల మొత్తం లాభం రూ.1.41 లక్షల కోట్లుగా నమోదైంది. అంటే, 2023-24తో పోలిస్తే 2024-25లో ప్రాఫిట్ రూ.37,100 కోట్లు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరానికి నమోదైన పీఎస్‌బీల మొత్తం లాభం రూ.1,78,364 కోట్లలో 40 శాతం వాటా భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ)దే. గతసారి ఎస్‌బీఐ వార్షిక లాభం రూ.70,901 కోట్లుగా నమోదైంది. 2023-24లో నమోదైన రూ.61,077 కోట్లతో పోలిస్తే 16 శాతం అధికం. కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) లాభం అన్నిటికంటే అత్యధికంగా 102 శాతం వృద్ధి చెంది రూ.16,630 కోట్లకు చేరింది.

# డ్రగ్ రాకెట్ లో చిక్కుకున్న మెక్ గిల్



ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ స్టువర్ట్ మెక్ గిల్ డ్రగ్ కేసులో ఇరుక్కున్నాడు. డ్రగ్ స్మగ్లింగ్ ఆరోపణలతో అతనికి తాజాగా కోర్టు శిక్ష విధించింది. అయితే అతనికి జైలుకు బదులుగా 22 నెలల ఇంటెన్సివ్ కరెక్షన్స్ తో పాటు 495 గంటల సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. గత రెండునెలల కిందటే ఈ 54 ఏళ్ల స్పిన్నర్ నేరం చేశాడని తేలింది. అయితే అప్పుడు తీర్పును వాయిదా వేసిన కోర్టు.. తాజాగా శిక్షను ఖరారు చేసింది. మెక్ గిల్ పై డ్రగ్ సప్లై ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా అతనిపై ఈ కేసు నడుస్తోంది. తాజాగా తీర్పు రావడంతో మెక్ గిల్ కు శిక్ష ఖరారైంది. నిజానికి 2021 ఏప్రిల్లోనే కేజీ కొకెయిన్ ను సరఫరా చేయడానికి మెక్ గిల్ ఒప్పందం చేసుకున్నాడు. అయితే అప్పుడు జరిపిన దాడుల్లో తను ఒక పార్టీకి ఈ డ్రగ్ ను సరఫరా చేయడానికి ఒప్పుకున్నానని తెలిపాడు. అలాగే తనకు ఎవరైతే డ్రగ్ సరఫరా చేస్తాడో తన బావమరిది మారినో సోటిరోపోలస్ కు పరిచయం చేశాడు. ఈ తతంగానికి సిడ్నీ ఉత్తర తీరంలోని తన రెస్టారెంట్ ను వేదికగా చేసుకున్నాడు. దాడుల్లో పట్టుబడిన మెక్ గిల్.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికిస్తున్నారని వాఖ్యానించాడు. ఆ తర్వాత విచారణ అనంతరం తను చేసిన నేరాన్ని అంగీకరించాడు. తన రెస్టారెంట్లో జరిగిన ఈ డీల్.. మెక్ గిల్ కు తెలియకుండా జరగదని, అధికారులు తగిన సాక్ష్యాలు చూపించడంతో మెక్ గిల్ దారికి వచ్చాడు. మరోవైపు గతేడాది మెక్ గిల్ కిడ్నాపు కు గురైనట్లు కూడా కథనాలు వచ్చాయి. అయితే డ్రగ్ డీల్ లోనే ఇద్దరు అన్నదమ్ములు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ఒకప్పటి తన సహచరుడు మెక్ గిల్.. ఇలా డ్రగ్ కేసులో చిక్కుకోవడంతో అతనికి బాసటగా మాజీ కెప్టెన్ స్టీవ్ వా నిలిచాడు. అతనికి బాసటగా ఒక లెటర్ ను కూడా రాశాడు. భవిష్యత్తులో తను ఎలాంటి నేరానికి పాల్పడటంటూ, కష్టపడి పని చేస్తాడని వివరించాడంతో కోర్ట్ కన్విన్స్ అయి శిక్ష తీవ్రతను తగ్గించింది. శుక్రవారం స్థానిక డౌనింగ్ సెంటర్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ప్రధానంగా లెగ్ స్పిన్నర్ అయిన మెక్ గిల్.. దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ నీడన ఉండిపోయాడు.

# మేము మీతో నిలబడతాము

## భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన

ఇండియా-పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది. ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. క్రీడా రంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది. మే 11, ఆదివారం నాడు ఈ ట్రై-సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించ నుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు. ఆమె మాటలు, ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండి, దేశం మొత్తానికి




గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# త్వరలోనే ఐపీఎల్? రీ స్టార్ట్ అవుతుంది

## మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ



కారణంగా 2025 ఐపీఎల్? టోర్నమెంట్?ను బీసీసీఐ వారం రోజులు వాయిదా వేసింది. ఈ సీజన్?లో ఇంకో 16 మ్యాచ్?లు (లీగ్ ం ప్లే ఆఫ్స్, ఫైనల్) మిగిలి ఉన్నాయి. అయితే ఈ టోర్నీ మళ్లీ ఎప్పుడు పునః ప్రారంభం అవుతుందోనని ఇప్పటికైతే క్లారిటీ లేదు. అయితే దీనిపై మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. త్వరలోనే ఐపీఎల్? రీ స్టార్ట్ అవుతుందని చెప్పాడు. భారత్ దాడిని మరికొంత కాలం తట్టుకునే శక్తి పాకిస్థాన్?కు లేదని గంగూలీ అన్నాడు. బీసీసీఐ తప్పకుండా ఈ ఐపీఎల్ టోర్నీని పూర్తి చేస్తుందని పేర్కొన్నాడు. 'భారత్?లో ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. అందువల్లే బీసీసీఐ ఐపీఎల్‌ను వాయిదా వేసింది. భారత క్రికెటర్లే కాకుండా టోర్నీలో ఫారిన్ ప్లేయర్లు చాలా మంది ఆడుతున్నారు. వారి భద్రత విషయంలో అస్సలు రాజీ పడకూడదు' అని గంగూలీ వ్యాఖ్యానించాడు'ఐపీఎల్ 2025 సీజన్ త్వరలోనే రీ స్టార్ట్ అవుతుంది. టోర్నీ ప్రస్తుతం కీలక దశలో ఉంది. ధర్మశాల, ఢిల్లీ, చండీగఢ్, జైపూర్ స్టేడియాల్లో ఇంకొన్ని మ్యాచులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే. పంజాబ్- ఢిల్లీ మ్యాచ్? సమయంలో ఏం జరిగిందో చూశాం. అయితే ప్రస్తుత ఒత్తిడిని ఇంకొంత కాలం తట్టుకునే సీన్ పాక్?కు లేదు. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయి. బీసీసీఐ తప్పకుండా ఐపీఎల్‌ను పూర్తి చేస్తుంది' అని గంగూలీ తెలిపాడు. అయితే, తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సీజన్ మే 25దాకా జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ వాయిదా పడింది.

# ఉగ్రవాదం నశించాలంటూ వేమగిరిలో ర్యాలీ నిర్వహించిన ముస్లింలు



(వేమగిరి ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్మూలించాలంటూ తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరికి చెందిన ముస్లింలు శనివారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వందల సంఖ్యలో ముస్లింలు వేమగిరి జంక్షన్ చేరుకుని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే ఈ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ ఇండియాకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు షేక్ బాబ్జి, అబ్దుల్లా, మస్తాన్, వల్లి లు మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ సింధూర సక్సెస్ అవ్వాలన్నారు. మేమంతా భారతీయులమని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళన చేపట్టడానికైనా ముందుంటామన్నారు. మతాలకు అతీతంగా ఉగ్రవాదాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా బాగుపడిన చరిత్ర లేదన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కడియం ఇన్స్పెక్టర్ అల్లు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెడన నందమూరు గ్రామంలో (పిఎమ్ )సూర్య ఘర్ అవగాహనా సదస్సు మరియు సింగిల్ విండో కార్యక్రమంలో పాల్గున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడు తూ భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం సూర్య ఘర్ యోజనను ఆంధ్రప్రదేశ్ వ్యాప్తం గా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. వినూత్న విధానాలతో ముందుకు సాగుతుంది అన్నారుపీఎం సూర్య ఘర్ పథకం కింద మీ ఇంటికి 2 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ యూనిట్ అమర్చుకుంటే... ఎస్సీలకు కేంద్రం 60 వేలు, రాష్ట్రం 55వేలు సబ్సిడీగా ఇస్తోంది. బీసీలకు అయితే కేంద్రం 60 వేలు, రాష్ట్రం 20 వేలు ఇస్తోంది. ఇంకా మీరు వాడిన మిగిలిన కరెంటు ని ? 2.90 /యూనిట్ ని గ్రిడ్ కి అమ్ముకోవచ్చు. ఇలాంటివి పి4 మోడల్లో ఒక భాగం అవుతుంది అని తెలియజేశారు అనంతరం ఈ పథకం పొందిన లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగింది.

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గుండుమల తిప్పేస్వామి

ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ఎన్ ఆర్ నరసింహులు



మడకశిరశ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణం. లోఉగ్రవా దాన్ని అణచివేసే దిసగా భారత ప్రభు త్వం భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ కు భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో స్వాగతిస్తూ భారత త్రివిధ దళాలకు మద్దతుగా మడకశిర పట్టణంలో పాక్ ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలతో భారీర్యాలీలో ప్రజలు మహిళలు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ఎన్ ఆర్ నరసింహులు మడకశిర పట్టణం ఆర్ %డ% బి విశ్రాంత భవనం వద్ద నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు సంఘీభావంగా ర్యాలీని నిర్వహించి పాకిస్తాన్ సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులై వీర మరణం చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డం తండ గ్రామపంచాయతీ కల్లి తాండ గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ ఎం. మురళి నాయక్ అశ్రు నయనాలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తార్ సాబ్, జిల్లా ఎస్సీ సెల్ మంజునాథ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మద్దన కుంటప్ప, బిజెపి నాయకులు పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, శ్రీనివాస్, నాగేంద్ర, విక్రం, దాసప్ప ,బలరాం, శ్రీనివాసులు, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్, హనుమంతు, మేఘన రమేష్, సీనప్ప, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, కార్యదర్శులు రంగే గౌడ్,తెలుగు యువత తిమ్మరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి మీడియా కోఆర్డినేటర్ రవి , రమేష్ ,బాబు, మంజు, రవి, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ఎన్ ఆర్ నరసింహులు నాగరాజు ఎల్లోటి హనుమంతు శంకరప్ప తిమ్మప్ప జనసేన బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పిడిఎస్ బియ్యం పంపిణీ పై విజిలెన్స్ మరింత విస్తృత పరచాలి

## లక్ష్యాల నిర్ధారణలో అలసత్వం చూపవద్దు.. - కలెక్టర్ పి ప్రశాంతి

(రాజమహేంద్రవరం రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేసుకునే విధానంలో దిగుబడుల అంచనా మేరకు లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, పిడిఎస్ లక్ష్యాలను అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకునే బాధ్యత, అందుకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ రైస్ నిల్వలు జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) పై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తో రబీ ధాన్యం సేకరణ, సి ఎమ్ ఆర్ లక్ష్యాలు, పిడిఎస్ బియ్యం పంపిణీ, కెర్నల్ వెరైటీ, రబీ సీజన్ ప్రారంభం నాటికి స్టాక్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో నిర్దిష్టమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఆమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. పిడిఎస్ బియ్యం సరఫరా విధానం లో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభం నాటికి ముందే పిడిఎస్ బియ్యం కోసం నిర్దేశించుకున్న ఫోర్టిఫైడ్ రైస్ నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సిఎమ్ఆర్ కింద 27,722 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ విషయంలో ఇప్పటి వరకు 22,533 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి అయిందని, వాటికి సంబంధించి రసీదు నిర్ధారణ చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 5,191మెట్రిక్ టన్నులకు మిల్లుల నుంచి రసీదులు పొందాల్సి ఉందన్నారు.పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రజా పంపిణీ కోసం కేటాయించే వరిలో సూక్ష్మపోషకాలను జోడించడం కోసం అవసరమైన ఫోర్టిఫైడ్ రైస్ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మిల్లింగ్ , ప్రాసెసింగ్ సమయంలో వరి లో కోల్పోయిన సూక్ష్మపోషకాలను పునరుద్ధరించడానికి, ఇతర విటమిన్లు మరియు ఖనిజాలను జోడించడం ద్వారా విటమిన్లు మరియు ఖనిజాల స్థాయిని పెంచడానికి ఉపయోగపడు తుందన్నారు.

పజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ రైస్ నిర్దేశించిన పాళ్లలో కలప వలసి ఉంటుందన్నారు. సిఎమ్ఆర్ మిల్లులు వద్ద ధాన్యం నిల్వలు, ధాన్యం ఆడడం ద్వారా ఉత్పత్తి అయిన బియ్యం, అంతకు ముందు మిల్లులు వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేసుకుని మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు. పునర్ వినియోగ విధానం పై దృష్టి పెట్టడం తప్పని సరి అన్నారు. ఇందు కోసం అవసరమైన విజిలెన్స్ కార్యక్రమాలు సమాంతరంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లాకు 1258.664 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చెయ్యగా, జిల్లాలో



232 ఎమ్ టి లు వినియోగించగా , 67 ఎమ్. టి లు నెల్లూరుకు , ఇంకా 789 ఎమ్ టి లు గోడౌన్ స్టాక్ రూపంలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా 181.58 ఎమ్ టి లు నిలవ ఉందన్నారు.


ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ పోషక విలువలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి విషయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం రవాణా వ్యవస్థ పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పర్యవేక్షణా తప్పనిసరి చెయ్యలన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్.. ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ టి రాధిక, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వినుకొండ మున్సిపాలిటీ లో అవినీతి - అక్రమాలే

ప్రభుత్వ విధులుగా అమలు జరుగుతాయి ..
వార్త వ్రాసిన పత్రికా విలేఖరకు బెదిరింపులు ..
మేడా శ్రీనివాస్ , ఆవేదన ,
జకర్నలిస్ట్స్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం

రాజమహేంద్రవరం

నరసరావుపేట జిల్లా వినుకొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు ఎదేచ్ఛగా జరుగుతున్నా అవినీతి కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారిణిగా పని చేస్తున్న ఒక అధికారిణి భూ మాఫియా ముఠాలతో సత్సంబంధాలు పెట్టుకుని అక్రమ నిర్మాణంపై వార్త వ్రాసిన ప్రజాకాంక్ష విలేఖరుపై దౌర్జన్యం చేయిస్తున్నారు . ఈ మధ్య వార్తలు వ్రాస్తున్న విలేఖరులను బెదిరింపులకు గురి చేస్తుండటం అవినీతి



అధికారులకు అలవాటుగా మారింది.విలేలేఖరులకు చట్టపరమైన భద్రత కల్పించటంలో స్థానిక పోలీస్ లు వెనుకంజ వేస్తుండటం బాధాకరం . స్థానిక ప్రజా ప్రతినిధులు అవినీతి అధికారులకు ఇస్తున్న ప్రాధాన్యత విలేఖరులకు ఇవ్వకపోవటం అత్యంత శోచనీయం. విలేఖరులకు జే డి ఆర్ ఎఫ్ నిరంతరం అండగా నిలుస్తుందని , వేధింపులకు , బెదిరింపులకు గురి కాబడుతున్న బాధిత విలేఖరుల సమస్యను జే డి ఆర్ ఎఫ్ దృష్టికి తెస్తే అండగా ఉంటు భాదిత విలేఖరులకు న్యాయ పరంగా రక్షణ కల్పిస్తామని అయన భరోసా ఇచ్చారు .వినుకొండ టౌన్ ప్లానింగ్ లో గల అవినీతి అధికారులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని , వినుకొండ మున్సిపాలిటీలో అవినీతి ఆనకొండలను గుర్తించి సుదూర ప్రాంతాలకు బదిలీలు చేయాలని , వినుకొండ మున్సిపాలిటిలో అత్యంత దారుణంగా జరుగుతున్న అవినీతిపై అవినీతి నిరోధక శాఖ , విజిలెన్స్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని , నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఆస్తులు కలిగి వున్నటు వంటి అధికారులను గుర్తించి వారి ఆస్తులను ప్రభుత్వం జాప్తు చేయాలని జే డి ఆర్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు .

# పశు సంపద పెంచే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

## ప్రభుత్వం పశువులకు సబ్సిడీ ద్వారా ఇచ్చే పశువుల దాణా ను సద్వినియోగం చేసుకోవాలి..... రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ, కొనకళ్ళ నారాయణరావు....

(మచిలీపట్నం

ప్రభుత్వం పశువుల దాణా ను సబ్సిడీపై ఇస్తున్నందున శనివారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందుగల పశువుల ఆసుపత్రిలో పశు పోషణ చేస్తున్న రైతులకు సబ్సిడీపై పశువుల దాణా ను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతులకు పలువురు కూటమి నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ.....పశు సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక రకాలుగా సహకారం అందిస్తోందని, రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అందించే సహకారాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.పశువుల దాణా (బలపాల మిక్చర్) బయట మార్కెట్లో సుమారు 1200 పైబడిన బస్తాను కూటమి ప్రభుత్వం పశువుల ఆసుపత్రుల ద్వారా 555 రూపాయలకు పశుపోషకులకు సబ్సిడీపై అందించడం జరుగు తోంది అన్నారు.

ఈ పశువుల దాణా ను తీసుకొ ను పశుపోషకులు పశుపోషకుని ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, పశువు ట్యాగ్ నెంబరు, కంపల సరిగా తీసుకుని వారి పేరు నమోదు చేయించుకుని పశువుల దాణా ను సబ్సిడీపై పశువుల ఆసుపత్రుల వద్ద పొందవచ్చు అన్నారు.కృష్ణాజిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పశువులకు 32 లక్షల రూపాయల పైగా వ్యయం ఖర్చు చేసి పశువులను పోషించే రైతులను ఆదుకునే విధంగా ఇన్సూరెన్స్ కూడా పశువులకు చేయడం జరిగింది అన్నారు. పశువులు కొనుగోలు చేసుకుని వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు, మరియు పాల ఉత్పత్తిని పెంచేందుకు కూటమి ప్రభుత్వం రైతుల కు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎన్నో సహాయ సహకారాలు అందించడం జరుగు తోంది అన్నారు.రాష్ట్రప్రభుత్వం పశువులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పశుపోషణను పెంచే విధంగా కృషి చేస్తోంది అన్నారు. పశు సంపదను పెంచేందుకు గో కులా లు, వేసవిలో పశువుల కు నీటి తొట్టెలు ఏర్పాటు చేయించి ఆ తొట్టెల్లో నీరు నింపుట లాంటివి చేసి పశువుల దాహార్తిని కూడా ప్రభుత్వం తీరుస్తోంది అన్నారు. పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించింది అన్నారు.

పశు సంపద పెంచే విధంగా పశువుల ఆసుపత్రులలో చాలావరకు పశువులు అనారోగ్యం బారిన పడిన పశువులకు ప్రభుత్వ పశు వైద్య శాలలలో ఉచిత వైద్యం



అందించి ఉచితంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మందులు అందజేయడం కూడా జరుగు తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, డీసీఎంఎస్ చైర్మన్, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్, బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచె నాని, టిడిపి కృష్ణ జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు టౌన్ అధ్యక్షుడు, ఆళ్ల మాధవ, తెలుగుదేశం పార్టీ నాయకులు, లంకే శేషగిరి, మరకాని పరబ్రహ్మం , కోస్తా మురళీకృష్ణ, గుమ్మడి విద్యాసాగర్, ఇమ్మా బత్తుల దిలీప్ కుమార్, అక్కినేని విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్, మరకాని సమత కీర్తి, లంకి శెట్టి నీరజ, జిల్లా పశుసంవర్ధక శాఖఅధికారి, ఎన్ సి హెచ్. నరసింహులు,

పశువుల ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ ఎస్ నాగభూషణ బాబు, పశువుల ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ జెవి రమణయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

RNI . TELTEL / 2022 / 83463

# యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్


పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ-.

## దశాబ్దాల బాధకు ఇది సమాధానం



# మరోమారు విజయ్,రష్మికల జోడీ

విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ (÷ుశా ఉ!÷ఎ!సశుశ) కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 – 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే.





# నాకు తెలియకుండానే హీరోను చేశారు

శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్ తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు- వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూ వచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్ అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చెప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోషనల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమయంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు.



# ప్రదీప్ రంగనాథన్.. డ్యూడ్ మూవీ




తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా -టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు.

'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ -టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం-టె-న్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. -టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్-టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.




# విజయోత్సవం... వివాదం...

నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటించిన తాజా చిత్రం 'హిట్ –3'. ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ శుక్రవారం జరిగాయి. అయితే ఈ కార్యక్రమంలో నాని చేసిన వ్యాఖ్యలను నెటిజన్స్ ట్రోల్ చేస్తున్నారు. విజయోత్సవం... వివాదం...
నేచురల్ స్టార్ నాని నటించిన మోస్ట్ వయొలెంట్ మూవీ 'హిట్ –3' కి డివైడ్ టాక్ వచ్చినా... కమర్షియల్ గా ఆ సినిమా పాసైపోయింది. దాంతో మేకర్స్ సెలబ్రేషన్స్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ వేదికపై నుండి హీరో కమ్ ప్రొడ్యూసర్ నాని ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేశారు. శత్రువులు మనకు క్రియేట్ చేసిన ప్రాబ్లమ్ కు మన సైన్యం చాలా హుందాగా బదులిచ్చిందని కితాబిచ్చారు. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ ఆ తర్వాత నాని చెప్పిన మాటలకు ఇప్పుడు అతన్ని ట్రోలింగ్ చేయడం మొదలు పెట్టారు. వాళ్ళు చేసిన ఓ పనివల్ల ఇండియాలో ఒక చోట సక్సెస్ సెలబ్రేషన్స్ క్యాన్సిల్ అయ్యిందనే శాటిస్ ఫ్యాక్షన్ కలగనివ్వకూడదనే తమ సక్సెస్ మీట్ ను ముందు అనుకున్నట్టే నిర్వహించామని నాని పాకిస్తాన్ ను ఉద్దేశించి చెప్పారు. ఓ పక్క భారత్ పై పాకిస్తాన్ అతి దారుణంగా దాడి చేసి సామాన్య పౌరులను హతమార్చుతోంది. సరిహద్దు జిల్లాలోని జనావాసాలపై దాడులు జరుపుతోంది. ఇలాంటి తీవ్రమైన పరిస్థితుల నడుమ కొన్ని సినిమాల విడుదలను నిర్మాతలు వాయిదా

# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!

'ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్



సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది.ుహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు.